RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 235 పేజీలు - 08 మంగళవారం 21 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

### పామాయిల్ పెంపకం రైతులకు

# ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ఢోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,జులై 20:** పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు మిగతా2లో...




### మేడిగడ్డ మరమ్మతులకు

# రంగం సిద్ధం...

- చివరి దశకు చేరుకున్న పరీక్షలు
- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

### నేడు,రేపు కొడంగల్‌లో

# సిఎం పర్యటన




# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి


- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 20:** పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యా నించారు. ఈ సమావేశాలు జరుగుతా యని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ మిగతా2లో...

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

- వెల్ఫేర్ సొసైటీ సమీక్షలో డిజిపి సివి ఆనంద్



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 20:** పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ , ఆరోగ్య భద్రత విభాగాల సమీక్ష సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, వాటి పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలను మిగతా2లో...



# క్షేత్ర స్థాయి పర్యటనలకు పవన్ కళ్యాణ్ దూరం?

- మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచే విధి నిర్వహణ

**తొలి అక్షరం/అమరావతి,జులై 20:** ఇటీవల కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అధికారిక కార్యక్రమాలకు అందుబాటులోకి రావాలని నిర్ణయించుకు న్నారు. ఈ మేరకు పిఠాపురం, పార్వతీపురం మన్యం జిల్లాలోని పెదపెంకి గ్రామం, రాజమహేంద్రవరం మిగతా2లో...

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

- పోచారం శ్రీనివాస్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలి
- పార్టీలో చేరిన బాన్సువాడ నేతలకు కెటిఆర్ ఆహ్వానం



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 20:** బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

మిగతా2లో...

### యువతపై లాఠీచార్జీ..స్పందించిన

# రాహుల్ గాంధీ






# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 20:** క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు మిగతా2లో...

# జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

- పరీక్షల నిర్వహణ లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- దీక్ష విరమిస్తున్నట్లు సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 20:** నీట్, ఇతర పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన ఓ లేఖను ఆయనకు అందజేశారు. సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు మిగతా2లో...

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

- ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు
- బాన్సువాడ ఘటనపై స్పందించని ప్రభుత్వం
- నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 20:** ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో మిగతా2లో...

# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 20:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం డయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాస్త్రీయ పరీక్షలు, నిపుణుల రూపకల్పన, చట్టబద్ధ భద్రతా అనుమతులు పూర్తయిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ కీలక ప్రాజెక్టును శాశ్వత భద్రతతో పునరుద్ధరించి రాష్ట్ర అవసరాలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్దిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు.సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తు న్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు. ఈ సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున గెలిచి పార్టీ మారారని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారనని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును తానే సమాధి చేసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేశారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి కూడా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఏ సభ పెట్టినా కేసీఆర్‌ను విమర్శించడమే సీఎం పనిగా మారిందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, షాపుల్లో ఎరువుల సంచులు లేకపోతే యాప్‌లో కనిపించినా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపేందుకు సంచులు ఉంటున్నాయని, కానీ రైతులకు మాత్రం అందడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పిల్లర్లు కుంగి 31 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి ప్రతిరోజూ నీరు కిందకు వెళ్తున్నా పంపింగ్ చేయడం లేదన్నారు. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌కు వెళ్తే ప్రభుత్వం మాత్రం 'కోల్డ్ స్టోరేజ్'లోకి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం అవసరమైతే రక్తమే కాదు ప్రాణాలు కూడా ఇస్తామని బీఆర్ఎస్ ఎప్పుడూ చెప్పిందని కేటీఆర్ అన్నారు.

# క్షేత్ర స్థాయి పర్యటనలకు పవన్ కళ్యాణ్ దూరం?

(మొదటి పేజీ తరువాయి)

పుష్కర ఘాట్ల సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అయితే క్షేత్ర స్థాయి పర్యటనల సందర్భంగా జనసమూహం మధ్యకు వెళ్లిన సందర్భంలో శస్త్ర చికిత్స చేసిన భుజానికి ఏ మాత్రం అసౌకర్యం కలిగినా గాయం తిరగబెడుతుందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే మరోమారు సరిచేయడం కూడా క్లిష్టతరమవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఎడమ భుజానికి కూడా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కనీసం మరో రెండు వారాల పాటు క్షేత్ర స్థాయి పర్యటనలకు దూరంగా ఉండాలని వైద్యులు ఉప ముఖ్యమంత్రివర్యులకు సూచించారు. వైద్యుల సలహా మేరకు క్షేత్ర స్థాయి పర్యటనల షెడ్యూలు మార్చాలని కార్యాలయ అధికారులకు సూచనలు చేశారు.అదే సమయంలో అధికారిక కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పది నిమిషాల పాటు నడ్డాతో భేటీ అయ్యారు. వారి డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వంలోని సంబంధిత స్థాయిలో చర్చిస్తానని నడ్డా హామీ ఇచ్చారని సౌరవ్ దాస్ తెలిపారు. అయితే.. ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన హామీలు లభించలేదని, డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. జేపీ నడ్డాకు సమర్పించిన లేఖలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర విమర్శలు చేసింది సీజేపీ. నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం లీకేజీ సహా ఇతర పరీక్షల నిర్వహణలో తలెత్తిన లోపాలకు మంత్రి బాధ్యత వహించాలని పేర్కొంది. సీబీఎస్ఈ 12వ తరగతి పోర్టల్ సమస్యలు, సీయూఈటీ పరీక్షల్లో జాప్యం వంటి పరిణామాలు వంటివి కూడా వైఫల్యాలేనని ఆరోపించింది. పరీక్షల వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టడంలో ధర్మేంద్ర ప్రధాన్ విఫలమయ్యారని సీజేపీ పేర్కొంది. ఇకపోతే ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సోనమ్.. తన దీక్షను విరమించారు. దీంతో గత 23 రోజులుగా ఆయన చేస్తున్న దీక్ష ముగిసినట్లు అయింది. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాలు నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారు. జూన్ 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆయన ఈ దీక్ష ప్రారంభించారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ఆయన చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆయన్ని సప్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆయన తన దీక్షను కొనసాగించారు. సోనమ్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఆదివారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# నేడు,రేపు కొడంగల్‌లో సిఎం పర్యటన

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 20:** నేటి నుంచి రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ పనుల పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు దుద్యాల్ మండలం, హకీంపేట గ్రామంలోని ఎడ్యుకేషన్ హబ్ ను పరిశీలించనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించనున్నారు. రాత్రికి కొడంగల్ లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి, బుధశారం 10 గంటలకు స్థానిక నాయకులు, సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ప్రకటించారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మెరుగుపరచడం, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించేందుకు శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పోలీసు పిల్లల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే జేఈఈ, నీట్‌తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సిబ్బందికి వివాహ రుణాలు, వైద్య రుణాలు, విద్యా రుణాలు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మెరిటోరియస్ స్కాలర్‌షిప్‌లు, అదనపు కార్పస్ ఇన్సూరెన్స్, వివిధ గ్రాంట్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా సమగ్ర ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు డీజీపీ వివరించారు.

వెల్ఫేర్ సేవలను పూర్తిగా డిజిటలైజ్ చేసి పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని, హోదాల వారీగా వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖకు చెందిన కమర్షియల్ కాంప్లెక్స్‌ల అద్దె రేట్లను పారదర్శకంగా నిర్ణయించి, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లీజుకు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో డీజీ మహేష్ ఎం. భగవత్, ఏడీజీ సంజయ్ జైన్, షహనవాజ్ ఖాసిం, గజరావు భూపాల్, ఉదయ్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్, గోపీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు.

# యువతపై లాఠీచార్జీ.. స్పందించిన రాహుల్ గాంధీ

**తొలి అక్షరం/హైదరాబాద్:జులై 20:** కాక్రోచ్ పార్టీ సోమవారం చేపట్టిన చలో పార్లమెంట్ యాత్రపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జీ చేసిన విషయం తెలిసిందే. శాంతియుతంగా జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు సాగుతున్న యువతను పోలీస్ బలగాలు అడ్డగించాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండానే వారిపై పోలీసులు లాఠీచార్జీ చేశారు.

ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ తరహా చర్య సరైంది కాదని మండిపడ్డారు.

"యువత చేస్తున్న పనిలో ఏమాత్రం తప్పు లేదని, కానీ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు మాత్రం అత్యంత అసహ్యకరమైనది.

విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడం వంటివి ఏమాత్రం సరైన ప్రవర్తన కాదు, ఇది ప్రజాస్వామ్యయుత భారతీయ విధానం కాదు ,

ఇలా వ్యవహరించడం హేయమైన చర్య," అని రాహుల్ గాంధీ సోషల్ మీడియ వేదికగా ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ వినాయక ప్రమాణ స్వీకార మహోత్సవం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి సాంబ పస్తం జూలై 20:** లయన్స్ క్లబ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ నాల్గవ ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం స్థానికంగా కన్నులపండువగా జరిగింది. క్లబ్ మాజీ అధ్యక్షుడు లయన్ తల్లాడి హిరదర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ వనం మోహన్, ప్రధాన కార్యదర్శిగా లయన్ పారిపల్లి శ్రావణ్ కుమార్, కోశాధికారిగా దొడ్డ లింగయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తొర్రూర్ వినాయక క్లబ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. క్లబ్‌ను ఒక ఫ్యామిలీ క్లబ్‌గా తీర్చిదిద్ది, సేవా రంగంలో మహిళలను భాగస్వాములను చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో వినాయక క్లబ్ మరిన్ని వినూత్న సేవా కార్యక్రమాలు చేపట్టి, జిల్లా స్థాయిలో ఉత్తమ



అవార్డులను కైవసం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్లు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ తమ్మేర లక్ష్మీ నరసింహారావు, క్యాబినెట్ సెక్రటరీ లయన్ పాము శ్రీనివాస్, జిల్లా జీఎస్టీ కోర్డినేటర్ లయన్ వెంకట్ రెడ్డి, జిల్లా జీఈటీ కోర్డినేటర్ లయన్ శారదా, ఏరియా లీడర్ లయన్ రేవూరి వెంకన్న, రీజియన్ చైర్మన్ లయన్ డాక్టర్ నాగవాణి, జోన్ చైర్మన్ ఈ. శ్రీనివాస్, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ విశ్వేశ్వర్ రావు, లయన్ వీరభద్రరావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చార్టర్ ప్రెసిడెంట్ లయన్ సోమశేఖర్, ఫస్ట్ ప్రెసిడెంట్ లయన్ యాదగిరి, ఉపాధ్యక్షులు లయన్ బుదారపు శ్రీనివాస్, లయన్ రాగి శ్రీనివాసాచారి, లయన్ బుధరపు పద్మ, జాయింట్ సెక్రటరీ లయన్ సులోచన, సహాయ కోశాధికారి లయన్ పద్మం అనురాధ పాల్గొన్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పుప్పాల రవీందర్, కొండ్ల ఉమేష్, బీజ్జల సోమయ్య, ఏ. మురళి, ఏ. వెంకట మల్లయ్యతో పాటు క్లబ్ చైర్‌పర్సన్లు లయన్ చిట్యాల శంకర్, రేవూరి శ్రీనివాస్, శ్రీధర్, ధనలక్ష్మి, ఆడెపు స్వామి, హరిప్రసాద్, బైరి సతీష్, రామచంద్రయ్య, రాణి, వివిధ క్లబ్‌ల ప్రతినిధులు, సభ్యులు ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

- రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ
- ఉప్పు కృష్ణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునుగోడు నియోజకవర్గం



**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 20:** మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మండలంలోని శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కర్నే ప్రభాకర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వారికి పండ్లు, బ్రెడ్లు అందజేస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని ప్రసాద్ గౌడ్, తూర్పుంటి గణేష్, పల్చం శ్రీకాంత్ గౌడ్, చేవెళ్ళి సాయి, ఊదరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క క్షణం అజాగ్రత్త.. జీవితానికే ముప్పు

- డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడితే చర్యలు తప్పవు
- మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు
- ఒక్కరోజే 1,327 కేసులు.. రూ.13.26 లక్షల జరిమానా విధింపు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై20:** వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ ఉపయోగిస్తున్న నిబంధనల ఉల్లంఘనులపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రయాణికులు, కాలినడకన వెళ్లే వారి భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీలు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ-1 కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీ-2 వి. శ్రీనివాసులు ప్రత్యక్ష పర్యవేక్షణలో సాగాయి. అన్ని స్టేషన్ల ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్ల వద్ద నిఘా పెట్టారు.

Malkajgiri Commissionerate
Special Drive Cases on Cell phone Driving, Dt: (20.07.2026).

| S.No | Police station | (Contact) | | (Non-Contact) | | Grand Total | |
|---|---|---|---|---|---|---|---|
| | | Cases | Amount | Cases | Amount | Total Cases | Total Amount |
| 1 | Malkajgiri Tr PS | 98 | 98000 | 18 | 18000 | 116 | 116000 |
| 2 | Gopalpuram Tr PS | 103 | 103000 | 10 | 10000 | 113 | 113000 |
| 3 | Jawaharnagar Tr PS | 37 | 37000 | 16 | 16000 | 53 | 53000 |
| 4 | Trimulgherry Tr PS | 100 | 100000 | 65 | 65000 | 165 | 165000 |
| 5 | Alwal Tr PS | 99 | 98000 | 14 | 14000 | 113 | 112000 |
| 6 | Begumpet Tr PS | 90 | 90000 | 224 | 224000 | 314 | 314000 |
| Zone- I | | 527 | 526000 | 347 | 347000 | 874 | 873000 |
| 1 | LB Nagar Tr PS | 74 | 74000 | 68 | 68000 | 142 | 142000 |
| 2 | Vanasthalipuram Tr PS | 45 | 45000 | 64 | 64000 | 109 | 109000 |
| 3 | Uppal Tr PS | 70 | 70000 | 75 | 75000 | 145 | 145000 |
| 4 | Kushaiguda Tr PS | 31 | 31000 | 10 | 10000 | 41 | 41000 |
| 5 | Ghatkesar Tr PS | 15 | 15000 | 1 | 1000 | 16 | 16000 |
| Zone- II | | 235 | 235000 | 218 | 218000 | 453 | 453000 |
| Total | | 762 | 761000 | 565 | 565000 | 1327 | 1326000 |

Section:
Cell Phone Driving (S 184)

**ప్రధాన కూడళ్ల వద్ద గట్టి నిఘా:**

రద్దీగా ఉండే ప్రాంతాలు, సిగ్నళ్లు, యాక్సిడెంట్ ప్రోన్ (ప్రమాదాలు ఎక్కువగా జరిగే) ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఈ తనిఖీల్లో వాహనాలు నడుపుతూ.. సెల్‌ఫోన్ మాట్లాడటం, ద ఎస్ఎంఎస్‌లు, మెసేజ్‌లు పంపడం, సోషల్ మీడియా వాడటం, వీడియోలు రికార్డు చేయడం లేదా ఇతర ఎలక్ట్రానిక్ డివైజ్‌లు ఉపయోగించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. మొత్తం 1,327 కేసులు నమోదు కాగా ఉల్లంఘనులకు రూ. 13,26,000 జరిమానా విధించారు.

**ఒక్క క్షణం అజాగ్రత్త.. జీవితానికే ముప్పు:**

డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ ఉపయోగించడం వల్ల వాహనదారుల దృష్టి మరలి, అత్యవసర సమయాల్లో నిర్ణయం తీసుకునే సామర్థ్యం, స్పందించే వేగం గణనీయంగా తగ్గుతుంది. ఇది తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుంది. ఒక్క కాల్ ఆగొచ్చు.. కానీ ఒక ప్రమాదం జీవితాన్నే మార్చేస్తుంది అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని పోలీసులు స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసరమైన సంభాషణ ఉంటే, వాహనాన్ని సురక్షితమైన ప్రదేశంలో పక్కకు నిలిపి మాత్రమే మాట్లాడాలని అధికారుల సూచించారు. ఈ తరహా ప్రత్యేక తనిఖీలు ముందుందు కూడా నిరంతరం కొనసాగుతాయని, పదే పదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) హెచ్చరించారు.

# హైవే పనుల ఆలస్యంతో చౌటుప్పల్‌లో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు

- ఆదివారం సంతతో ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి
- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుర్రం శ్రీనివాస్ నేత



**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 20:** చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రం శ్రీనివాస్ నేత ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం జరిగే వారాంతపు సంత కారణంగా పట్టణానికి పెద్ద ఎత్తున ప్రజలు, వ్యాపారులు, రైతులు, వాహనదారులు చేరుకోవడంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందన్నారు. ఇప్పటికే రహదారి నిర్మాణ పనుల వల్ల రోడ్లు ఇరుకుగా మారగా, సంతకు వచ్చే వాహనాలతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర సేవలకు వెళ్లే అంబులెన్స్‌లు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సైతం ఈ ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చౌటుప్పల్ పట్టణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హైవే నిర్మాణ సంస్థ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను వేగవంతం చేయాలని, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారని గుర్రం శ్రీనివాస్ నేత తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు ఆర్థిక భరోసా



**తొలి అక్షరం/చౌటుప్పల్ జూలై 20:** గౌరవ మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో మర్రిభావి తండా గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మేగావత్ తార్య నాయక్ గారికి రూ. 60,000 మరియు మేగావత్ శ్రీను నాయక్ గారికి రూ. 40,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ మేగావత్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్ సభావత్ రాజేందర్ నాయక్, మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసర వైద్య అవసరాల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజర కాలనీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం అధ్యక్షులు రఘుపతి నాయక్, 5వ వార్డు సభ్యులు మేగావత్ దేవి చందర్ నాయక్, 6వ వార్డు సభ్యులు సభావత్ నరేష్ నాయక్, గ్రామ పెద్దలు మేగావత్ ధర్మ (కిషన్) నాయక్, మేగావత్ శంకర్ నాయక్, మేగావత్ మోహన్ నాయక్, మేగావత్ భాస్కర్ నాయక్, మేగావత్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు

- 20 ప్రాంతాల్లో పోలీసుల ఏకకాల దాడులు
- భారీగా ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కుల స్వాధీనం
- బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి
- పేర్లు గోప్యంగా ఉంచుతాం
- తొర్రూరు డివిజన్ డీఎస్పీ కృష్ణ కిశోర్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి సాంబ పస్తం),జూలై20:** అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, అధిక వడ్డీల పేరుతో నిలువునా దోచుకుంటున్న అక్రమ వడ్డీ వ్యాపారుల ఆటకట్టించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. తొర్రూరు సబ్-డివిజన్ పరిధిలో సోమవారం పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు తీవ్ర కలకలం రేపాయి. నమ్మదగిన సమాచారంతో వ్యూహాత్మకంగా కదిలిన పోలీసు బృందాలు.. తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల వ్యాప్తంగా దాదాపు 20 కేంద్రాల్లో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో వడ్డీ వ్యాపారులు అక్రమంగా కుదువ పెట్టుకున్న భారీ ఎత్తున ప్రామిసరీ నోట్లు, బాధితులు సంతకాలు చేసి ఇచ్చిన ఖాళీ చెక్కులు మరియు ఇతర కీలక ఆస్తి పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**డాక్యుమెంట్ల పరిశీలన.. కఠిన కేసులు:** ఈ మెరుపు దాడుల వివరాలను తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్ విలేకరులకు వెల్లడించారు.

**చట్టబద్ధత ఆధారంగా కేసులు:** దాడుల్లో స్వాధీనం చేసుకున్న ప్రతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, వాటి చట్టబద్ధతను నిర్ధారించుకున్న తర్వాత బాధ్యులపై చట్టప్రకారం



కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

**ఉక్కుపాదం మోపుతాం:** అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని, చట్టవిరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ రక్తం పిండే వడ్డీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతాం అని డీఎస్పీ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

**మాయమాటలు నమ్మవద్దు: బాధితులకు అభయం** బ్లేడ్ వడ్డీలు, మీటర్ వడ్డీల నిర్వాహకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, చట్టవిరుద్ధంగా సాగే ఇలాంటి వ్యాపారాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.

**బాధితులు ధైర్యంగా ముందుకు రావాలి:** ఎవరైనా అధిక వడ్డీల కోసం వేధింపులకు గురిచేస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి. సమాచారం అందించిన వారి వివరాలను నూటికి నూరు శాతం గోప్యంగా ఉంచుతాము. బాధితులు ఎవరూ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలి. -కృష్ణ కిశోర్, డీఎస్పీ, తొర్రూరు

# చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 20:** చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. శ్రీనివాస్ ని. వెల్లంకి చేనేత సహకార సంఘం. అధ్యక్షులు. మిర్యాల ఉపేందర్. ఉపాధ్యక్షులు. కొంగరి జానయ్య. కార్యదర్శి. రుద్ర వెంకటేష్. సభ్యులు. గంజి లక్ష్మయ్య. ఐటీపాముల శ్రీవేందర్. తాటి రాములు. రావీటి రమేష్. ఏడి ని మర్యాద పూర్వకంగా కలిశారు. చేనేత కార్మికులకులందరికి జియో టాగ్ వర్తింపజేయాలని చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు వర్తింప జేయాలని కోరినారు.



# ఎస్ఐఆర్‌తో ప్రజాస్వామ్యంపై దాడి

**• 2029 ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ ఎత్తుగడ: బి.వి. రాఘవులు**

**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 20:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణను ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రక్రియగా కాకుండా, రాబోయే ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వినియోగిస్తోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు ఆరోపించారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన ఎన్నికల ప్రక్రియను బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను లక్ష్యంగా చేసుకుని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాఘవులు, ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా మాట్లాడారు.రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అయిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ గతంలో జరిగినప్పటికీ, ఈసారి దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ చర్చలు, ప్రజల్లో ఆందోళనలు నెలకొనడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2002లో సమగ్ర సవరణ జరిగిందని, పదేళ్లకోసారి జరగాల్సిన ప్రక్రియ ఆలస్యంగా చేపట్టడం అనుమానాలకు తావిస్తోందన్నారు. **ప్రజాస్వామ్య బలోపేతం కాదు.. రాజకీయ లబ్ధే లక్ష్యం**ఎస్ఐఆర్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమైతే తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేసిన రాఘవులు, ప్రస్తుతం జరుగుతున్న విధానం మాత్రం 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ లాభం పొందేందుకు సాగుతోందని ఆరోపించారు.దేశంలో పెరుగుతున్న ధరలు, రైతుల సమస్యలు, నిరుద్యోగం, యువతలో అసంతృప్తి కారణంగా ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని, ఎన్నికల్లో ప్రజాభిప్రాయంతో గెలవడం కష్టమవుతుందనే భావనతోనే ఓటర్ల జాబితాలను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. **బీజేపీకి వ్యతిరేక ఓట్లే లక్ష్యం** ఎస్ఐఆర్ ప్రక్రియలో ముస్లింలు, ఇతర మైనారిటీలు, దళితులు, గిరిజనులు, వలస కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, పేదలు, వెనుకబడిన వర్గాలకు చెందిన ఓటర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని రాఘవులు ఆరోపించారు. గత ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వర్గాల ఓటు హక్కును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.అత్యల్ప మెజారిటీతో బీజేపీ ఓడిపోయిన నియోజకవర్గాలను గుర్తించి, అక్కడ ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉన్న ఓట్లను తగ్గించే వ్యూహాన్ని గతంలో బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో అమలు చేశారని, అదే తరహా ప్రయత్నాలు తెలంగాణలో కూడా జరిగే అవకాశముందని పేర్కొన్నారు.**డీలిమిటేషన్ కూడా రాజకీయ ఎత్తుగడే**నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియను కూడా ఎన్నికల ప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించే ప్రయత్నం జరుగుతోందని రాఘవులు ఆరోపించారు. బీజేపీకి అనుకూల ప్రాంతాలను ఒకే నియోజకవర్గంగా మార్చడం, ప్రతిపక్షాలకు బలం ఉన్న ప్రాంతాలను విభజించడం ద్వారా ఎన్నికల సమీకరణాలను మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.**గత రాష్ట్రాల అనుభవాలను ప్రస్తావించిన రాఘవులు**బీహార్, అస్సాం, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలను ప్రస్తావిస్తూ, అర్హులైన అనేక మంది ఓటర్ల






పేర్లు తొలగించబడ్డాయని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ స్థాయిలో ఓటర్ల పేర్లు తొలగించగా, ప్రజల ఆందోళనలు, న్యాయస్థానాల జోక్యంతో లక్షలాది పేర్లు తిరిగి జాబితాలో చేర్చాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ఆధార్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ వంటి పత్రాలను కూడా అంగీకరించకుండా, చిన్నపాటి వివరాల వ్యత్యాసాలను కారణంగా చూపి ఓటర్లను తొలగించే ఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు.**ప్రజాస్వామ్య పరిరక్షణకు అప్రమత్తత అవసరం**ఓటు హక్కు ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, అది ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని రాఘవులు అన్నారు. ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, లోపాలు ఉంటే వెంటనే అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు. ఎస్ఐఆర్‌ను ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ అంశంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.**అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలి: ఎండి జహంగీర్**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ, జిల్లాలో దీూాలు, దీూాలుగా విధులు నిర్వహిస్తున్న వారికి సరైన శిక్షణ అందడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను చర్చించాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులు గ్రామాల్లో లేకపోవడంతో వేలాది దరఖాస్తు ఫారాలు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. సెమినార్‌కు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి. పాషా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, కల్లూరి మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాయగిరి కిష్టయ్య, సిరిపంగి స్వామి, అవ్వారు రామేశ్వరి, బొడ్డుపల్లి వెంకటేష్, మద్దెల రాజయ్య, దూద యాదిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోగారం చేనేత సహకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం...




**తొలి అక్షరం/రామన్నపేట జులై 20:** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బోగారం మిక్స్ చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం సోమవారం సంఘం కార్యాలయంలో చేనేత జౌళీ శాఖ డిఓ సచిన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనం కృష్ణయ్య, ఉపాధ్యక్షులు రచ్చ ఆనంద్, కార్యదర్శి గుర్రం లక్ష్మణ్ బాబు, కోశాధికారి రాపోలు సత్యనారాయణ, డైరెక్టర్లు జిల్లా వెంకటేశ్వర్లు, కందగట్ల శ్రీనివాసులు, జెల్ల మల్లేశం, భోగా పుష్పమ్మ, రాపోలు చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జెల్ల మార్కండేయ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## శిఖం భూములపై కబ్జాల కలకలం..!

**• నీర్నేముల గ్రామస్తుల ఫిర్యాదుతో కలెక్టర్ స్పందన.**

**• తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు విచారణ ఆదేశాలు**





తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
E-PAPER www.tholiaksharam.com
తెలుగు దినపత్రిక

చెరువు శిఖం భూములు కుంటలు కబ్జాకు గురైనవి

• ఎమ్మార్వోకి వినతి పత్రం

• కబ్జాకు గురైన భూములను విడుదల చేయించాలి

తొలి అక్షరం/రామన్నపేట జూన్ 6: రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో సుమారు 800 ఎకరాల భూమి ఆక్రమణకు గురి అయినదని అట్టి భూమిని గవర్నమెంట్ తిరిగి స్వాధీనం చేసుకోవాలని రామన్నపేట ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగినది. గ్రామంలో కుమ్మరి కుంట నాలుగు ఎకరాలు. జాతర బావి కుంట ఎనిమిది ఎకరాలు బత్తల బాయికుంట మూడు ఎకరాలు బండారు కుంట ఎనిమిది ఎకరాలు పోలు కమ్మ చెరువు 300 ఎకరాలు ఏనచెరువు 200 ఎకరాలు పొట్టి గుట్ట 100 ఎకరాలు దుబ్బాక గుట్ట 100 ఎకరాలు కబ్జాకు గురి అయ్యి అన్యాక్రాంతమైనది అట్టి భూములను సర్వే చేయించి ప్రభుత్వ భూమిగా గుర్తించి కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి కి వినతి పత్రం అందజేసినారు. మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ వార్డు మెంబర్లు ముత్యాల కిషన్ చిన్న పాక రమేష్ నాయకులు బోయిన మల్లేశం నోముల నరసింహ చిప్పలపల్లి ఎల్లయ్య నోముల రమేష్ నోముల శివకుమార్ పల్లం కోటేశ్వర్ నోముల సుదర్శన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

www.tholiaksharam.com
07 Jun 2026 - Page 3

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 20:** రామన్నపేట మండలంలోని నీర్నేముల గ్రామంలోని ప్రభుత్వ, చెరువు గర్భం, కుంటల శిఖం భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అరికట్టి, వెంటనే సర్వే నిర్వహించి కబ్జాలను తొలగించాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామ బాధ్యతాయుత పౌరులు, గ్రామస్తుల తరఫున వినతిపత్రాన్ని సమర్పించారు.గ్రామంలో గతంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ అనంతరం తహసీల్దార్ Endt.No.D/470/2026 ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఉమ్మడి సర్వే చేపట్టకపోవడం, ఆక్రమణల తొలగింపుపై చర్యలు లేకపోవడంతో అక్రమార్కులు చెరువు శిఖం భూములను ఆక్రమించి సాగు చేస్తున్నారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై గతంలో దినపత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని తహసీల్దార్, ఇరిగేషన్ ఈఈ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ, చెరువు శిఖం భూములు ప్రజల ఉమ్మడి ఆస్తి అని, వాటిని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని గ్రామస్తులు పేర్కొన్నారు. భవిష్యత్ తరాల ప్రయోజనాల దృష్ట్యా వెంటనే సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ క్రాంతి దళ్ ఆధ్వర్యంలో మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం: రౌండ్ టేబుల్ సమావేశం

**తొలి అక్షరం/రామన్నపేట జులై 20:** 20:07:2026 సోమవారం ఉదయం.10:30ని' 'లకుస్థలం: శ్రీ మల్లిఖార్జున ఫంక్షన్ హాల్ రామన్నపేట తెలంగాణ క్రాంతి దళ్ మండల కమిటీ నూతి రమేష్ మండల కో ఆర్డినేటర్ అధ్యక్షతనతెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగం రెడ్డి పృథ్వీరాజ్ మన ఊరు ప్రభుత్వ పాఠశాల మన పిల్లల భవిష్యత్తు కు పునాది పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మన బడులను కాపాడుకుందాం ఇది మన అందరి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 వేల బడులను మూసివేసే దిశగా ప్రయత్నం చేస్తుంది తక్షణమే మూసివేత దిశ ను వెనుక కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం మనబడి అభివృద్ధి కోసంపాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలిప్రతి సబ్జెక్టు కు ఒక్క ఉపాధ్యాయులను నియమించాలి ప్రతి ప్రభుత్వ బడుల లో ఆయాలను స్కవెంజర్ లను నియమించాలి .విద్యార్థుల సంఖ్యకు సరిపడే బెంచీ లను డిస్కులు ఏర్పాటు చేయాలి




.తగినంత సంఖ్యలో గదులను నిర్మించాలి. శుభ్రమైన త్రాగు నీరు ను ఏర్పాటు చేయాలి. బాలురు బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లను నిర్మించాలి. డిజిటల్ బోధనకు టీవీలను కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి. ఇంటర్నెట్ స్మార్ట్ క్లాస్ లను సదుపాయాలను కల్పించాలి .పాఠశాల భవన్ భద్రంగా ఉండాలి. ప్రహరీ గోడ గేటు ఉండాలి అగ్ని భద్రత ఏర్పాటు చేయాలి పిల్లల ఆటలు వ్యాయామానికి స్థలం ఉండాలి. ప్రత్యేకమైన వంటగది భోజనం చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలి. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు పచ్చదనం ఉండాలి. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులను పైన పేర్కొన్న వన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తెలంగాణ క్రాంతి దళ్ డిమాండ్ చేస్తున్నంమన ఊరు బడి మన అందరి బాధ్యతచదువు వెలుగు పంచే ప్రభుత్వ బడులను కాపాడుకుందాంగ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లకోసం అడుగు వేద్దాం రేపటి భవిష్యత్తు తరాల కోసం నిలబడదాంమన బడి మన గర్వం మన పిల్లల భవిష్యత్‌బడి ఉంటేనే ఊరు కి వెలుగు ఉంటుందిమన ఊరు బడి ని భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం ఈకార్యక్రమంలో మండల సభ్యులు తెలంగాణ ఉద్యమకారులు నోముల శంకర్, శ్రీధర్,దుఖేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిరంజీవి, రాము, మచ్చ గిరి, దుర్గం శంకర్, తదితరులు పాల్గొన్నారు

## సిరిపురం, తుమ్మలగూడెం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు




**- నిర్వహించిన రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ**

**- హాజరైన లీగల్ సర్వీసెస్ టీమ్**

**తొలి అక్షరం/రామన్నపేట జులై 20:** మండల పరిధిలోని తుమ్మలగూడెం, సిరిపురం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యానల్ అడ్వకెట్లు కునూరు శ్రీనివాస్, యాదాసు యాదయ్య లు హాజరయ్యారు. తుమ్మల గూడెం గ్రామంలో సర్పంచ్ గర్దాసు విక్రమ్, సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలాంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలని అన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటదనీ, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లకి గాని, పెద్దలకి గాని, వృద్దులకు గాని ఏ సమస్య ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. సిరిపురం ఉప సర్పంచ్ అనూష రమేశ్, ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు వి. నరేందర్, జ్యోతి, జిపిఓ శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, గ్రామాల ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మూర్తిత్రయం భక్తులకు శుక్ర-శని వారాలు "మంత్ర దీక్షలు"



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఈ నెల జూలై చివరి వారంలో బేలూరు రామకృష్ణ మఠం,రామకృష్ణ మిషన్ అధ్యక్షులు పూజ్యశ్రీ గౌతమానంద జీ మహారాజ్ ఈ నెల జూలై చివరి వారంలో హైదరాబాద్ రామకృష్ణ మఠం సందర్శిస్తున్న సందర్భంగా మూర్తిత్రయం భక్తులకు జూలై 24,25 తేదీలు శుక్ర-శని వారాలు ఉదయం "మంత్ర దీక్షలు"ఇవ్వనున్నారు. హన్మకొండ సేవా సమితి నుండి ఎనమండుగురు భక్తులు సదరు స్వామీజీ నుండి మంత్ర దీక్ష స్వీకరించనున్నారు.దీక్షార్ధులు "మూర్తిత్రయ జీవిత చరిత్రలు,కథామృతం" తప్పనిసరిగా చదివి,నియమ-నిబంధనలు పాటించి 23వ తేదీ గురువారం సాయంత్రం లోగా హైదరాబాద్ రామకృష్ణ మఠం చేరుకోవాలని,హైదరాబాద్ రామకృష్ణ మఠంలోనే ఉచిత వసతి-అన్న ప్రసాద సౌకర్యాలు కల్పించ బడుతాయని,ఇతర భక్తులు స్వామీజీ దర్శనం చేసుకోవడానికి,వారి ఆశీస్సులు పొందడానికి 26 వ తేదీ ఉదయం 10 గంటలనుండి అవకాశం కల్పించబడుతుంది, వారికి అన్నప్రసాద సౌకర్యం ఉంటుందని,మంత్ర దీక్షార్ధులు లేదా ఇతర భక్తులు వైరల్ ఫీవర్ లేదా ఇతరత్రా కారణాలతో బాధపడేవారు రాకూడదని,హనుమకొండ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

## వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యకు ఘనసత్కారం

**- వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ సంపత్ రావు.**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలో నల్లగొండ సమ్మయ్య కు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసినందుకు గాను 2026 సంవత్సరం లూసియానా యూనివర్సిటీ( అమెరికా ) వారు పూణేలో హరిత మిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రధానం చేసిన,శుభ సందర్భంలో వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ గుజ్జ సంపత్ రావు కార్యాలయం ఆవరణంలో శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ నెక్కొండ మండలం గుండ్ర పల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్య వృత్తి రీత్యా నెక్కొండ మండల పశు వైద్యం గోపాలమిత్ర గా పనిచేస్తూ టెక్నికల్ గా మేలు జాతి దూడలను అందించడం పాడి పశువులు కాడి ఎద్దులు రైతులకు రుజువు చేసిన ఘనత గొప్పదన్నారు.అంతే కాకుండా ఇతను పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ మొక్కలు నాటి చెట్లను పెంచడం మానవాళి పశుపక్షాదులకు మంచి గాలి నీడనీ ఫలములు అందించడం గొప్ప విషయం అన్నారు.ఇతని సేవ దేశానికి ఆదర్శనీయమని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనాథ్ అకౌంటెంట్ గౌతమి ఆఫీస్ సబార్డినేట్ రాజు మూర్తి గోపాలమిత్ర సూపర్వైజర్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా.. ఇద్దరు అరెస్ట్



**తొలి అక్షరం/కేశంపేట్, జూలై 20:** కేశంపేట్ మండలంలోని వేములనర్వ గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన పోలీసులకు టీూ 07 ఖఽ 4326 నంబర్ గల బొలెరో వాహనంలో సుమారు 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభ్యమైంది. రవాణాకు సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో జంపల్లి గ్రామానికి చెందిన ముదావత్ చౌహాన్ నాయక్, వీరయ్యలను అదుపులోకి తీసుకుని బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిరిపురంలో మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం





**తొలి అక్షరం/రామన్నపేట జులై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా:రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల



**తొలి అక్షరం/రామన్నపేట జులై 20:** రామన్నపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదాసు శ్రీనివాస్ మాతృమూర్తి గోదాసు పుష్పమ్మ అనారోగ్యంతో మృతి చెందారు అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఇరిగేషన్ ఈ ఈ బొడ్డు సాలయ్య పెద్ద అన్న రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ బొడ్డు రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, మార్కెట్ వైస్ చైర్మన్ సిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, రామన్నపేట మేజర్ గ్రామ పంచాయత్ సర్పంచ్ గరిక సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ జమీరుద్దీన్, జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, డిసిసి జనరల్ సెక్రెటరీ అబ్రహం కుమార్, రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్, పిట్ట వెంకటరెడ్డి రామిని రమేష్, గుత్తా నర్సిరెడ్డి, శంభాల వెంకన్న మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, కొమ్ము శేఖర్, ఎండి అంజాద్ మోటే మహేష్ నకరికంటి సుదర్శన్ గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్

**- లావుడియా వ్యాగ్యా నాయక్ తండ సర్పంచ్ భూక్య బాజు మిట్టు నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లావుడ్య వాగ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనులు వేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా, తండాలోని బోడ సుందర్ ఇంటికి నూతన మంచి నీటి పైప్‌లైన్ పనులను సర్పంచ్ భూక్య భాజు మిట్టు మరియు ఉప సర్పంచ్ భీమన్న ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు లావుడ్యా జవహర్ లాల్, భూక్య అలియా, పులియా, విజన్, సుమన్, లావుడ్యా ఈరియా లు పాల్గొన్నారు.

## గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అలంకాని పేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్







**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి సుమారుగా 5లక్షల రూపాయలతో గౌడ సంఘం ఆఫీస్ నుండి కొమ్ము వెంకన్న ఇంటి ముందు వరకు సీ సీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన అలంకాని పేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు మాజీ సర్పంచ్ లు ఎడ్ల కృష్ణయ్య, ఇడంపాక ప్రకాశం, రెడ్లవాడ సొసైటీ డైరెక్టర్ ఎడ్ల సురేందర్ , మాజీ ఎంపిటిసి మాదాసు పద్మా రామ్మూర్తి, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్వేష్ , మాదాసు సారంగం, మర్రి యాకయ్య, మర్రి వెంకన్న, కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భక్తుల సౌకర్యం కోసం వసతి సౌకర్యాల నిర్మాణం





**తొలి అక్షరం/రామన్నపేట జూలై 20:**శ్రీ శ్రీ శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి దర్శనం కోసం వివిధ ప్రదేశాలనుండి వచ్చే భక్తులకు మంచి వసతి సదుపాయాలు కల్పించే ఏర్పాట్లలో భాగంగా సర్పంచ్ కోరిక మేరకు ధాతలు అందిస్తున్న సహకారంతో భక్తులకు వసతి సౌకర్యాలకు నిర్మాణాలు చేస్తున్నారు. ధాత .భువనగిరి కవిత- శ్రీనివాస్ తండ్రి బుగ్గయ్య ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద స్నానపు గదుల నిర్మాణం కోసం ముందుకు రావడం జరిగింది నేడు నిర్మాణ పనులనుసర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి నరేందర్,సింగణబోయిన గణేష్,రాస వెంకటేష్, రాజన్నగారి రమేష్, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,చేనేత సహకారసంఘము చైర్మన్ రవ్వ నర్సింహా, ఈర్లపల్లి మల్లయ్య, గోల్లేపల్లి యాదయ్య,వడ్లకొండ బిక్షపతి,సింగణబోయిన మల్లేశం, కూకుట్ల సత్తయ్య, కాటేపల్లి రమేష్,బొల్ల మత్యగిరి,నీరుడు వెంకటేష్, నీరుడు నరేష్, గర్ధాస్ సాయి, గర్ధాస్ శ్రీకాంత్,అమినొద్దిన్ తదితరులు పాల్గొన్నారు

## వివిధ గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలను పరిశీలించిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 20:**కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా సర్నేనిగూడెం వెల్లంకి సిరిపురం బోగారం గ్రామాలలో 8నుంచి 19 వరకు 12 బూతులలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షించడం జరిగింది వీరు మాట్లాడుతూ ఓటు అనేది భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక తిరుగులేని శక్తి ఓటు హక్కు అనేది నిజమైన భారత పౌరులు ప్రతి ఒక్కరూ పొందవలసిన అవసరం ఉంది ఓటు అనేది న్యాయబద్ధంగా ప్రతి ఒక్కరు పొందే విధంగా మనమందరం చూడాలని కోరారు ఈ కార్యక్రమంలలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ సిరిపురం ఉప సర్పంచ్ మూడుదుడ్ల రమేష్ బిజెపి నాయకులు నకిరేకంటి మహేష్ చిక్క బాబురావు వీరమల్ల సత్యనారాయణ మద్దెలపూరి ఐలయ్య ఆయా గ్రామాల బిఎల్ఎ2 లు తదితరులు పాల్గొన్నారు

## నెక్కొండ గ్రామస్తులకు విజ్ఞప్తి ఓటర్ ప్రత్యేక సవరణ సర్ నమోదు కార్యక్రమం

**• నెక్కొండ సొసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి.**



| | | | | | |
|---|---|---|---|---|---|
| 247 | Nekkonda | 1133 | 1133 | 786 | 69.37 |
| 248 | Nekkonda | 1141 | 1141 | 841 | 73.71 |
| 249 | Nekkonda | 686 | 686 | 491 | 71.57 |
| 250 | Nekkonda | 727 | 727 | 599 | 82.39 |
| 251 | Nekkonda | 782 | 782 | 554 | 70.84 |
| 252 | Nekkonda | 586 | 586 | 470 | 80.20 |
| 253 | Nekkonda | 930 | 930 | 702 | 75.48 |



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం విషయంలో నెక్కొండ గ్రామం ఇంకా మెరుగుపడవలసి ఉంది. నెక్కొండ గ్రామంలోని 7 బూతులకు సంబంధించిన శాతం వివరాలు పైన పేర్కొన్నాము. దయచేసి అందరూ త్వరగా మీ ఫారంలను నింపి బిఎల్ఓ లకు అందించండి నెక్కొండలో లేని వాళ్ళు వరంగల్, హైదరాబాద్, ఇతర ప్రదేశాలలో ఉన్నవాళ్లు వెంటనే నెక్కొండకు వచ్చి ఫారంలు నింపి బిఎల్ఓ లకు అందించండినెక్కొండ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మరియు జిల్లా పరిషత్ హై స్కూల్లో రెండు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగింది. అక్కడ బిఎల్వోలు, ఇతర సిబ్బంది మీకు అందుబాటులో ఉంటారు. సర్ ఫారంలను ఇవ్వనివారు, ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే అవకాశం ఉంది. అలాగే మీ ఓటు హక్కును కూడా కోల్పోతారు. దయచేసి త్వరగా మీ ఫారములను నింపి బి యల్ ల్ ఓ లకు ఇవ్వగలరు.

# గడ్డి వాములకు నిప్పంటించిన దుండగులు.. కేశంపేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**తొలి అక్షరం/కేశంపేట్, జూలై 20:** కేశంపేట్ మండలం లింగందాన గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి వాములకు నిప్పంటించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై కేశంపేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. లింగందాన గ్రామానికి చెందిన రైతు నాగిళ్ల నర్సింహ తన పశువులకు మేత వేసి ఆదివారం సాయంత్రం ఇంటికి వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో తన గడ్డి వాములకు మంటలు అంటుకున్నాయని సమాచారం అందడంతో వెంటనే పొలానికి చేరుకుని చూడగా, సుమారు 100 గడ్డి కట్టలతో ఉన్న రెండు గడ్డి వాములు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అదే మంటల్లో పక్కనే ఉన్న రైతు నాగిళ్ల కృష్ణయ్యకు చెందిన సుమారు 50 గడ్డి కట్టలు కూడా కాలిపోయాయి.గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే గడ్డి వాములకు నిప్పంటించి ఈ నష్టం కలిగించారని బాధిత రైతు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేశంపేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఇలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గీతన్నల హక్కుల సాధనకు 'రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర'

- ఆగస్టు 2 నుండి సమర శంఖం..
- కాంగ్రెస్ హామీలను నెరవేర్చాలని కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్



**తొలిఅక్షరం/నర్సింహులపేట జూలై 20:** కల్లు గీత వృత్తిలో ప్రమాదాల నివారణ వనరక్షణ, ఉపాధి, సంక్షేమం, ఆధునీకరణకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి 2026 ఆగస్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పటేల్ రామన్న గౌడ్, చిర్రా సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆగస్టు 2 న మహబూబాబాద్ లో ప్రారంభమై అన్ని జిల్లాల్లో ప్రచారం నిర్వహించి 18 తేదీన హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద భారీ ముగింపు సభ ఉంటుందని తెలిపారు.ఈ జిల్లాలో కార్మికులు దాదాపు చాలా మంది కల్లుగీత కార్మికులు కల్లు గీతా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకవచ్చి మాదాలను నివారించాలని వృత్తిలో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక లో కార్మికులకు ఇచ్చిన హామీలు పెన్షన్ 4000 రూపాయలు,ఎక్స్రేషియా 10 లక్షలు, చెట్ల పెంపకానికి భూమి తదితర డిమాండ్లను పరిష్కారం చేయుటకై ప్రభుత్వాన్ని పోరాడుతామని అన్నారు. కల్లుగీత వృత్తి చేసే వారందరికీ వెంటనే కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింహులపేట సొసైటీ అధ్యక్షులు యాదగిరి గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్,కుమ్మర సంఘం అధ్యక్షుడు అల్వాల శ్రీనివాస్, గండి ప్రభాకర్ చల్లమల్ల వెంకన్న,కృష్ణ, గోపి, మార్క వెంకన్న వీరగాని ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ కొలోంబో మెమోరియల్ హైస్కూల్‌లో విజయవంతంగా మాక్ పోలింగ్ నిర్వహణ




**తొలి అక్షరం / నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఫాదర్ కొలోంబో మెమోరియల్ హైస్కూల్లో మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పాఠశాల హెడ్‌మాస్టర్, కరస్పాండెంట్ మెట్టు శ్రావణ్ రెడ్డి తెలిపారు.విద్యార్థుల్లో ఎన్నికల విధానం, ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు, ఓటు నమోదు, బ్యాలెట్ ప్రక్రియ తదితర అంశాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మెట్టు శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనదని, చిన్న వయసులోనే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మాక్ పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేశారు.

# వెంకటరమణ కాలనీకి నూతన అభివృద్ధి కమిటీ

- ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు.. అభివృద్ధే లక్ష్యమని అధ్యక్షుడు చంద్రశేఖర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 20:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని వెంకటరమణ కాలనీలో నూతన అభివృద్ధి కమిటీని కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీలోని పార్కులో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా ఎన్. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఇసునాతి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అమర్నాథ్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా గార్లపాటి శ్రీనివాస్, కోశాధికారిగా నరసింహులు ఎన్నికయ్యారు.నూతన కమిటీ ఎన్నిక అనంతరం అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలనీవాసులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శకత్వంలో, మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ సహకారంతో కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వెంకటరమణ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే కమిటీ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాలనీ పెద్దలు, ప్రముఖులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# కళ్లెదుటే నిలిచిన వరద నీరు.. వెంటనే రంగంలోకి హైదర్‌నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇమ్రాన్!

**వర్షం పడుతుండగానే హైడ్రా ఇన్‌ఛార్జ్ గురుకు ఫోన్.. నిమిషాల్లో క్షేత్రస్థాయికి అధికారులు**

**ప్రజల పక్షాన నిలబడడానికి సిద్ధంగా ఉన్నానంటూ.. వరదను చూసిన వెంటనే స్పందించిన నేత**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 20:** జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ వద్ద ఇప్పుడే కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్డుపై వరద నీరు భారీగా చేరింది. అయితే, అక్కడ నిలిచిన వరద నీటిని చూసిన వెంటనే హైదర్‌నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ (పోటీకి సిద్ధంగా ఉన్న నేత) ఇమ్రాన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, అత్యంత వేగంగా స్పందించారు. ప్రజా సమస్యలపై నిలబడడానికి తాను ఎప్పుడూ సిద్ధమేనని ఈ సందర్భంగా ఆయన నిరూపించారు. **కళ్లారా వరదను చూసి.. తక్షణ ఫోన్:** రోడ్డుపై నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడటాన్ని స్వయంగా చూసిన ఇమ్రాన్, అక్కడికక్కడే హైడ్రా ఇన్‌ఛార్జ్ గురుకి ఫోన్ చేసి పరిస్థితి తీవ్రతను వివరించారు. ఇప్పుడే వర్షం పడటం, అక్కడ ఇంకా ఎవరూ ఎలాంటి సహాయక చర్యలు ప్రారంభించకముందే.. ఆయన చూపిన చొరవతో హైడ్రా ఇన్‌ఛార్జ్ గురు తన బృందంతో కలిసి నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. **స్వయంగా చూస్తూ.. అక్కడికక్కడే పర్యవేక్షణ:** అక్కడ ఇంకా ఎటువంటి సహాయక సామగ్రి అందకపోయినా, వర్షం పడుతున్నా సరే.. ఇమ్రాన్, హైడ్రా ఇన్‌ఛార్జ్ గురు, స్థానిక నేతలు శ్రీధర్ పంతులు, రవి లు స్వయంగా వరద నీరు ప్రవహిస్తున్న తీరును కళ్లారా చూశారు. డ్రైనేజీ బాక్సులు ఎక్కడ బ్లాక్ అయ్యాయో లైవ్‌గా పరిశీలించారు. వరద నీరు రోడ్డుపై ఆగకుండా వెంటనే వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టాలని హైడ్రా అధికారులను ఇమ్రాన్ కోరారు "కళ్లెదుటే రోడ్డుపై వరద నీరు చేరుతుంటే చూస్తూ ఊరుకోలేం. ప్రజల సమస్యలపై నిలబడడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. అందుకే వెంటనే హైడ్రా ఇన్‌ఛార్జ్‌కు ఫోన్ చేసి రప్పించాను."ఇమ్రాన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అక్కడే ఉన్న స్థానికులు శ్రీధర్ పంతులు, రవి లు మాట్లాడుతూ.. ఇప్పుడే వర్షం పడటం, వెంటనే ఇమ్రాన్ స్పందించి అధికారులను ఇక్కడికి రప్పించడం వారి బాధ్యతాయుతమైన పనితీరుకు నిదర్శనమని కొనియాడారు. అధికారులు కూడా వెంటనే రంగంలోకి దిగి నీటిని మళ్లించే పనుల్లో నిమగ్నమయ్యారు.

# నెక్కొండకే వన్నె తెచ్చే నెక్కొండ వకీల్ సాబ్‌లు

- సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,

**అంబలా సుధీర్ గౌడ్ లాయర్.**




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నెక్కొండ గ్రామానికి చెందిన న్యాయవాదుల ఆత్మీయ కలయిక.న్యాయ సేవలో నిబద్ధత స్నేహంలో ఐక్యత సమాజానికి అంకితభావం.ఈ అందమైన జ్ఞాపకం ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలిచిపోతుంది. అదేవిధంగా న్యాయ శాస్త్రానికి అనుగుణంగా న్యాయం జరిగే విధంగా "వందమంది దోషులు తప్పించుకున్న పర్వాలేదు, కానీ ఒకనిర్దోషికి కూడ శిక్ష పడకూడదనేది" న్యాయ శాస్త్రం చెబుతుంది. దానికి కట్టుబడి ఉండి. న్యాయ దేవతకు కళ్ళు కట్టి ఉన్నప్పటికీ న్యాయం మాత్రం ఖచ్చితంగా నాలుగు పాదాల పైన నడుస్తుందని తెలియజేశారు.

# అక్రమ వడ్డీ,చిట్టీల వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

**-మహబూబాబాద్ సబ్‌డివిజన్‌లో 90 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు**

**-10 మందిపై కేసులు నమోదు.. రూ. 3.59 కోట్ల విలువైన పత్రాలు స్వాధీనం**

**-బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**

**మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతి రావు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై20:** అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమంగా అధిక వడ్డీలకు అప్పులిస్తూ,అనుమతులు లేకుండా చిట్టీలు నిర్వహిస్తున్న వ్యాపారులపై జిల్లా పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ఆదేశాల మేరకు సోమవారం సబ్‌డివిజన్ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు (రైడ్స్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సీఐలు, ఎస్ఐలతో కూడిన ప్రత్యేక బృందాలు ఏకకాలంలో దాడులు జరిపాయి. రుణగ్రహీతల నుంచి షూరిటీల పేరుతో అక్రమంగా ఖాళీ చెక్కులు, భూములకు సంబంధించిన అసలు ఆస్తి పత్రాలు, ఇతర విలువైన డాక్యుమెంట్లు కుదువ పెట్టుకుని వేధింపులకు గురిచేస్తున్న కేంద్రాలపై, అనుమతి లేని చిట్ ఫండ్ నిర్వాహకుల ఇళ్లపై సోదాలు చేపట్టారు. **90 ప్రాంతాల్లో సోదాలు.. 10 కేసులు:** ఈ మెరుపు దాడుల వివరాలను మహబూబాబాద్ డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) ఎన్. తిరుపతి రావు వివరంగా వెల్లడించారు: **భారీగా పత్రాల స్వాధీనం:** జిల్లా వ్యాప్తంగా మొత్తం 90 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, అక్రమాలకు పాల్పడుతున్న 10 మంది నిందితులపై 10 కేసులు నమోదు చేశామని తెలిపారు. **రూ. 3.59 కోట్ల ఆస్తుల పత్రాలు సీజ్:** వారి వద్ద నుంచి బాధితులకు చెందిన సుమారు రూ. 3.59 కోట్ల విలువైన 266 ఆస్తి పత్రాలు, డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. **అనుమతి లేని చిట్టీలు, బ్లేడ్ వడ్డీలపై నిరంతర నిఘా** అక్రమ వడ్డీ వ్యాపారం, అనుమతులు లేని చిట్టీల నిర్వహణ, ప్రజలను బెదిరించి ఖాళీ చెక్కులు మరియు ఆస్తి పత్రాలు లాక్కోవడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచుతుందని డీఎస్పీ స్పష్టం చేశారు. బాధ్యులెవరైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. **పోలీసులను ఆశ్రయించండి.. న్యాయం పొందండి:** ప్రజలు ఎవరైనా ఇలాంటి అక్రమ వడ్డీ వ్యాపారులు లేదా లైసెన్స్ లేని చిట్టీల నిర్వాహకుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే, భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను కానీ, జిల్లా పోలీస్ అధికారులను కానీ సంప్రదించి ఫిర్యాదు చేయాలి. -ఎన్. తిరుపతి రావు, డీఎస్పీ, మహబూబాబాద్

# రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్‌కు నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం

**38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్, కార్యదర్శిగా నాయిని అనిల్ కుమార్, కోశాధికారిగా జూలూరి కృష్ణమూర్తి ప్రమాణ స్వీకారం**

**ప్రమాణ స్వీకార వేడుకలో సేవా కార్యక్రమాలు.. లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు సీలింగ్ ఫ్యాన్లు, బీరువాల పంపిణీ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 20:** వరంగల్, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్, కార్యదర్శిగా నాయిని అనిల్ కుమార్, కోశాధికారిగా జూలూరి కృష్ణమూర్తి సోమవారం వరంగల్ హంటర్ రోడ్డులోని పీఆర్ఆర్ వేడుకల మందిరంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమ వేణుగోపాల్ మాట్లాడుతూ, సభ్యుల సహకారంతో ఏడాది పొడవునా విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి మరింత ఉపయోగపడేలా కృషి చేస్తానని తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నాయిని ఫౌండేషన్ చైర్మన్ నాయిని అనిల్ కుమార్ ఐదు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు, మొలుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు బీరువాలను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాబోయే రోటరీ జిల్లా గవర్నర్ ఎం. హరిహర ప్రసాద్, డా. సి. శరత్ బాబు హాజరై ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా రోటరీ సంస్థ సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. సభ్యులు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చిస్తూ పేదలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్లు, వాటర్ ప్లాంట్లు, అనాథాశ్రమాలకు మంచాలు, నిత్యావసర వస్తువులు అందిస్తూ సమాజాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం చేపడుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో కూడా రోటరీ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజీ పోరండ్ల రత్నాకర్ రావు, మాదూరి గణేష్, భేతి అశోక్ బాబు, తోట సంపత్, శ్రీకర్, వినయ్ ప్రసాద్, కోరే చంద్రమౌళి, పొన్న హరినాథ్, బండారు కుమారస్వామి, మొగిలి చంద్రతో పాటు హనుమకొండ, వరంగల్, నర్సంపేట, మహబూబాబాద్ రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# నా పని స్టేడియం లోపలే ఉంది

- వారి పని బయట చేస్తున్నారు
- తన రిటైర్మెంట్ పై రోహిత్ శర్మ



ఇంగ్లాండ్‌తో జరిగే మూడో వన్డే తర్వాత భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించనున్నారని గత కొన్ని రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. బీసీసీఐ అతడికి ముందే చెప్పిందని, దాంతో హిట్ మ్యాన్ వన్డే వరల్డ్ కప్ 2027 ప్రాబబుల్స్ లో కూడా ఉండడని చర్చ జరిగింది. కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్టర్ అజిత్ అగార్కర్ సైతం రోహిత్ శర్మతో మాట్లాడటం పూర్తయిందని.. రిటైర్మెంట్ ప్రకటించడమా.. లేక వన్డే వరల్డ్ కప్ రేసులో లేడని తెలిపోవడమో జరగుతుందని అంతా అనుకున్నారు. తన కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి రిటైర్మెంట్ వార్తలు వింటూనే ఉన్నానని, వారిని మనం అడ్డుకోలేం అని.. స్టేడియం బయట కొందరికి చాలా మజాగా ఉంటుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా ఈ వార్తలను ఇదివరకే ఖండించారు. 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో రోహిత్ భాగం అవుతారా లేదా అనే విషయంపై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. తాను రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు వచ్చిన వార్తలపై రోహిత్ శర్మ తొలిసారి స్పందించారు. లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో, చివరి వన్డే ముగిసిన తర్వాత రోహిత్ తనపై వచ్చిన వదంతులపై తనదైన శైలిలో స్పందించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ (138 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్) సాధించాడు. లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. భారత ఓపెనర్ రోహిత్ 110 బంతుల్లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు బాది స్కోరు బోర్డును నడిపించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 147 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశాడు. ఆ తర్వాత ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీతో కలిసి కూడా శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు రోహిత్. అయితే భారత్ ఈ మ్యాచ్‌లో చివరివరకూ పోరాడి ఓడిపోయింది. రోహిత్ శర్మ మాట్లాడుతూ 'మేం బర్మింగ్‌హామ్‌లో విజయంతో మంచి ప్రారంభాన్ని అందుకున్నాం. కానీ రెండో వన్డే జరిగిన కార్డిఫ్‌లో ఓడిపోయాం. ఈ రోజు బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించడంతో విజయంపై ఆశలు పెట్టుకున్నాం. చివరివరకూ పోరాడి మళ్లీ ఓడిపోయామని' అన్నాడు. నాకు తెలిసిన పని బాగా బ్యాటింగ్ చేయడం. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం. నేను అరంగేట్రం చేసినప్పటి నుండి ఇలాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి. భారత్‌కు ఆడుతున్నంత కాలం ఇలాంటి మాటలు వింటూనే వచ్చాను. ఇవేవీ నాకు ముఖ్యం కాదు. మైదానంలో బరిలోకి దిగి పరుగులు చేస్తున్నానా లేదా అనేది మాత్రమే నాకు ముఖ్యం. నేను నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రతీసారి ప్రయత్నిస్తాను. జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషించడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం దానిపైనే ఫోకస్ చేశాను. కొందరు మైదానం బయట నా గురించి ఏవో ప్రచారం చేస్తుంటారు. వాటిని అలాగే జరగనివ్వండి, ఇవి లేకపోతే జీవితంలో మజానే ఉండదు. నా పని స్టేడియం లోపలే ఉంది.

వారి పని బయట చేస్తున్నారని' రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ డిసైడ్ చేసే చివరి వన్డేలో మంచి ఆరంభం లభించినప్పటికీ ఓడిపోవడంతో నిరాశ చెందాను. మేం కొన్ని రన్స్ తక్కువగా చేశాం. బౌలింగ్ విషయానికి వస్తే, ఎక్కువ వన్డే క్రికెట్ ఆడని ఆటగాళ్లు చాలా మంది ఉన్నారని అందరూ అర్థం చేసుకోవాలి. వారికి సెటిల్ కావడానికి కొంత సమయం ఇవ్వాలి. ఇంగ్లాండ్‌లో ఆడటం తనకు చాలా ఇష్టమని, అయితే లార్డ్స్ వన్డే ఇన్నింగ్స్‌ను బాగా ఎంజాయ్ చేశానని, కానీ మ్యాచ్ రిజల్ట్ నిరాశకు గురిచేసిందని అన్నారు.

# బౌలర్ల ప్రవర్తనపై కెప్టెన్ గిల్ అసంతృప్తి

ఇంగ్లాండ్‌తో జరిగిన త్రీ-మ్యాచుల వన్డే సిరీస్ లో 1-2 తేడాతో ఓటమిపాలైన తర్వాత ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ టీమ్ బౌలర్ల ఫిట్‌నెస్ లెవెల్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం లార్డ్స్ వేదికగా జరిగిన క్రూషియల్ థర్డ్ వన్డేలో ఇండియా 27 రన్స్ తేడాతో ఓడిపోయి సిరీస్ ను చేజార్చుకుంది. ప్రతీ రెండు, మూడు మ్యాచ్ ల తర్వాత బౌలర్లు ఇంజ్యూరీ బ్రేక్‌డౌన్ కావడంపై గిల్ ప్రశ్నించాడు. నెక్స్ట్ ఇయర్ సౌతాఫ్రికాలో జరగబోయే మోస్ట్ ఇంపార్టెంట్ వన్డే వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్ కు ముందు ప్లేయర్లు తమ ఫిట్‌నెస్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా లేదా అని సందేహం వ్యక్తం చేశాడు. సిరీస్ స్టార్ట్ అవ్వడానికి ముందే స్టార్ పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ రెడ్డి గాయాల వల్ల కంప్లీట్ గా దూరమయ్యారని గుర్తుచేశాడు. గాయాల సమస్య ఇక్కడితో ఆగలేదు. యంగ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా టీ20 సిరీస్ లో హ్యామ్‌స్ట్రింగ్ టియర్ కి గురై వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. సెకండ్ వన్డే లో వాషింగ్టన్ సుందర్ హ్యామ్‌స్ట్రింగ్ ప్రాబ్లెమ్ తో బాధపడగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంపాక్ట్ ఇంజ్యూరీకి గురై డిసైడర్ థర్డ్ మ్యాచ్ కు దూరమయ్యాడు. "ఇవి ఖచ్చితంగా ఆలోచించాల్సిన బిగ్ ఇష్యూస్" అని గిల్ ఓపెన్ గా ఒప్పుకున్నాడు. "మేము అనౌన్స్ చేసిన ఫస్ట్ స్క్వాడ్ లో నుంచి దాదాపు ఫైవ్ మెంబర్స్ ఈ లాస్ట్ మ్యాచ్ లో ఆడలేదు. ఒక ప్లేయర్ గాయపడితే డిఫరెంట్ కాంబినేషన్ ట్రై చేయొచ్చు, కానీ ప్రతీ మ్యాచ్ తర్వాత ఒక ప్లేయర్ మిస్ అవుతుంటే మేము కీ ట్రిక్స్ ను మిస్ అవుతున్నట్లే" అని కెప్టెన్ క్లియర్ గా చెప్పాడు.వచ్చే ఏడు సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ లో ఇండియా ఫైనల్ వరకు వెళ్తే వరుసగా 11 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. ఒక చిన్న సిరీస్ లోనే టూ లేదా త్రీ మ్యాచ్ లు కంప్లీట్ చేయలేకపోతున్న ప్లేయర్లు, అక్కడ 11 మ్యాచ్ లు ఎలా ఆడతారని గిల్ ఆందోళన చెందాడు. "వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుంటే మేము కంటిన్యూస్ గా 11 మ్యాచ్ లు ఆడాలి. కానీ



ఇక్కడ మన ప్లేయర్లు కనీసం 2-3 మ్యాచ్ ల సిరీస్ ను కూడా ప్రాపర్ గా ఫినిష్ చేయలేకపోతున్నారు. ప్లేయర్లు కంటిన్యూస్ గా మ్యాచ్ లు ఆడలేకపోవడం చాలా పెద్ద మైనస్" అని గిల్ వ్యాఖ్యానించాడు. ఎవరి పేరు ఎత్తనప్పటికీ, మ్యాచ్ జరగబోయే రోజు ఉదయాన్నే కొందరు ప్లేయర్లు అన్‌ఫిట్ అని రిపోర్ట్ చేయడంపై గిల్ తీవ్రంగా కలవరపడ్డాడు. "ప్లేయర్లు ఒకట్రెండు మ్యాచ్ లు ఆడతారు. మ్యాచ్ ఉన్న రోజు మార్నింగ్ వచ్చి నిగిల్ ఉందంటే, మేము కంప్లీట్ డిఫరెంట్ కాంబినేషన్ తో వెళ్లాల్సి వస్తుంది. ఒక ప్లేయర్ 80 పర్సెంట్ మాత్రమే ఫిట్ గా ఉన్నప్పుడు, ఫైవ్ బౌలర్ల ఆప్షన్ తో వెళ్లడం చాలా రిస్క్ విత్ డిఫికల్ట్. ఒక గ్రూప్ గా మన టీమ్ ఫిట్‌నెస్ లెవెల్స్ ను ఖచ్చితంగా ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నేను బలంగా నమ్ముతున్నా" అని కెప్టెన్ స్పష్టం చేశాడు.

# బుమ్రా జట్టుకు దూరమవ్వడం లోటే.!?

లార్డ్స్ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు బౌలింగ్ పూర్తిగా విఫలమైంది. మోకాలి గాయం కారణంగా సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా జట్టుకు దూరమవ్వగా.. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభంలో వరుసగా రెండు మెయిడన్ ఓవర్లు, 20 డాట్ బాల్స్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసినప్పటికీ.. అతనికి మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం లభించలేదు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాకబ్ బెథెల్, బెన్ డకెట్ మొదట జాగ్రత్తగా బ్యాటింగ్ చేసి.. ఆ తర్వాత భారత బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ఈ జోడి తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యంతో కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పింది. ఓ వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ జట్టుకు ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కాగా.. ఈ స్టేడియంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కావడం గమనార్హం. బెన్ డకెట్ 135 బంతుల్లో 141 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా.. జాకబ్ బెథెల్ 91 పరుగులు చేశాడు.టీమిండియా బౌలర్లు చెత్తగా బౌలింగ్ చేసి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భారత జట్టు 16 వైడ్లు, 9 లెగ్ బైలు, ఒక నో-బాల్‌తో సహా మొత్తం 26 అదనపు పరుగులు ఇచ్చింది. యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ తొలి ఓవర్లోనే 11 పరుగులు ఇచ్చాడు. కామెంటరీలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసర్



హుస్సేన్, "ఇదే భారత బౌలింగ్ సారం" అని అన్నారు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి కూడా భారత బౌలింగ్‌ను చాలా సాధారణంగా ఉందని అభివర్ణించారు. ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. ఇది లార్డ్స్‌లో అత్యధిక వన్డే స్కోరు. జో రూట్ కూడా భారత్ కష్టాలను మరింత పెంచాడు. కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 74 పరుగులు చేశాడు. వన్డేలలో ఇది జో రూట్‌కు వరుసగా ఆరో యాభైకి పైగా స్కోరు. ఈ సిరీస్ మొత్తంలో భారత బౌలర్లు జో రూట్‌ను ఔట్ చేయలేకపోయారు. జో రూట్ 3 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ.. 69 పరుగులు కూడా ఇచ్చేశాడు. గుర్నూర్ బ్రార్ (97 పరుగులు), ప్రిన్స్ యాదవ్ (79 పరుగులు), అర్ష్‌దీప్ సింగ్ (72 పరుగులు) బాగా పరుగులు ఇచ్చారు. ఇంగ్లాండ్ పవర్‌ప్లేలో 58 పరుగులు చేసినప్పటికీ.. అసలు నష్టం మధ్య ఓవర్లలో జరిగింది. అక్కడ వారు 203 పరుగులు జోడించారు. భారత్ చివరి 10 ఓవర్లలో 126 పరుగులు ఇవ్వగా.. అందులో 62 పరుగులు చివరి మూడు ఓవర్లలోనే వచ్చాయి. జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ యూనిట్‌ను పెద్ద దెబ్బతీసింది. కానీ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటి నుంచి భారత్ 15 వన్డేలు ఆడగా.. వాటిలో కుల్దీప్ కేవలం ఎనిమిదింటిలో మాత్రమే ఆడాడు. వాషింగ్టన్ సుందర్ గాయం తర్వాత, మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడం అతని అతిపెద్ద బలం కాబట్టి, కుల్దీప్‌కు అవకాశం లభిస్తుందని ఆశించారు. అయినప్పటికీ జట్టు యాజమాన్యం అతడిని తుది జట్టులోకి తీసుకోలేదు. లార్డ్స్‌లో ఈ ఓటమి కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోవడం మాత్రమే కాదు.. 2027 వన్డే ప్రపంచ కప్‌ను గెలవాలంటే కేవలం జస్ప్రీత్ బుమ్రాపై ఆధారపడటం సరిపోదని కూడా ఇది స్పష్టం చేసింది. జట్టు మధ్య ఓవర్ల బౌలింగ్, సహనం, సరైన జట్టు కూర్పుపై త్వరగా దృష్టి సారించాల్సి ఉంటుంది.

# ఆ ఇద్దరికీ రెండు నెలల బ్రేక్!?

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ముగించింది. ఆదివారం ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన మూడో వన్డేలో 27 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(110 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 138) సెంచరీతో చెలరేగినా.. విరాట్ కోహ్లీ(74), శుభ్‌మన్ గిల్(77) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. దాంతో ఈ మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1తో కైవసం చేసుకుంది. దాంతో 7 ఏళ్ల తర్వాత భారత్‌పై ఇంగ్లండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ముగియడంతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరో 2 నెలల పాటు ఆటకు దూరంగా ఉండనున్నారు. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్‌ను సొంతగడ్డపై వెస్టిండీస్‌తో ఆడనుంది. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తో ఈ మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో, రెండో మ్యాచ్ సెప్టెంబర్ 30 గౌహతి వేదికగా.. మూడో వన్డే అక్టోబర్ 3 న్యూ ఛడీగఢ్‌లో జరగనుంది. ఈ రెండు నెలల బ్రేక్ సమయంలో టీమిండియా.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో సొంతగడ్డపై మూడు వన్డేల సిరీస్, ఐదు టీ20ల సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ చివర్లో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టీ20ల సిరీస్ కోసం టీమిండియా.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. న్యూజిలాండ్ పర్యటన తర్వాత భారత్ ఎక్కువ వన్డే సిరీస్‌లు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఇది కొనసాగనుంది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్‌లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీలు.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ కొనసాగుతున్నారు. కోహ్లీ నిలకడగా రాణిస్తుండగా.. రోహిత్ శర్మ కూడా తన బ్యాట్‌తో విమర్శలకు చెక్ పెట్టాడు. వన్డే ప్రపంచకప్ ఆడే సత్తా తనలో ఇంకా ఉందని స్పష్టం చేశాడు. ఈ ఖాళీ సమయంలో రిథమ్ కోల్పోకుండా కోహ్లీ, రోహిత్‌లు ప్రాక్టీస్ చేయనున్నారు.






# ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన మెస్సీ

**హైదరాబాద్ :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌కు తెరపడింది. ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓటమితో మెస్సీ జాతీయ జట్టుకు వీడ్కోలు పలికాడు. చివరి మ్యాచ్‌లో ట్రోఫీతో ముగించాలని ఆశించినా అది నెరవేరకపోవడంతో భావోద్వేగానికి గురయ్యాడు. 2016లో రిటైర్మెంట్ ప్రకటించినా, అభిమానుల విజ్ఞప్తితో తిరిగి వచ్చి 2021, 2024 కోపా అమెరికా టైటిళ్లు, 2022 ప్రపంచకప్‌ను అర్జెంటీనాకు అందించాడు. అనేక చారిత్రక విజయాలతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో చిరస్మరణీయ వారసత్వాన్ని విడిచిపెట్టి తన ప్రస్థానాన్ని ముగించాడు.

# మీ సినిమాలో నటించడానికి నేను రెడీ..

## రాజమౌళికి పీవీ సింధు ఫన్నీ రిక్వెస్ట్





భారత బ్యాడ్మింటన్ స్టార్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి అంతర్జాతీయ వేదికపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయడం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి చారిత్రక ఘనతను అందుకుంది. నిన్న జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఆమె జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారిణి అకనే యమగూచిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.
హోరాహోరీగా సాగిన ఈ పోరులో సింధు 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో జపాన్ ఓపెన్ గెలిచిన మొట్టమొదటి భారతీయ షట్లర్‌గా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, ఈ చారిత్రక విజయం తర్వాత ఆమె సోషల్ మీడియాలో చేసిన ఒక వ్యాఖ్య క్రీడా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సింధు అద్భుత విజయంపై స్పందించిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. "ఇది నిజమైన ఛాంపియన్ కంబ్యాక్. నీ అద్భుత విజయానికి శుభాకాంక్షలు సింధు. దేశం మొత్తం నిన్ను చూసి గర్విస్తోంది" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజమౌళి ప్రశంసలకు సింధు అంతే ఆసక్తికరంగా, చమత్కారంగా స్పందించింది.
రాజమౌళికి ధన్యవాదాలు తెలిపిన సింధు, ఆయన దర్శకత్వంలో రాబోతున్న 'వారణాసి' చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె రాజమౌళికి ఒక సరదా ఆఫర్ ఇచ్చింది. "భవిష్యత్తులో మీ కథల్లో ఎప్పుడైనా ఒక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పాత్ర అవసరమైతే, ఓ 'కొత్త నటి'గా మారడానికి నేను సంతోషంగా సిద్ధంగా ఉన్నాను" అంటూ ట్వీట్ చేసింది. ఈ ఊహించని ఆఫర్‌తో సింధు అందరి దృష్టిని ఆకర్షించింది.
ప్రస్తుతం రాజమౌళి, సింధు మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు ఖాయమని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్రీడా మైదానంలో ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా తన చమత్కారంతో అందరినీ ఆకట్టుకుంటున్న సింధుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



# ఐశ్వర్య రాజేష్ డేరింగ్ డెసిషన్!

ఐశ్వర్య రాజేష్ కెరీర్‌లో మరో ఆసక్తికర మలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు నటిగా తన సహజ అభినయం, ఎమోషన్స్ కు ప్రాధాన్యమున్న పాత్రలు, స్ట్రాంగ్ క్యారెక్టరైజేషన్ ఉన్న క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు పూర్తిగా భిన్నంగా కనిపించేందుకు రెడీ అవుతున్నట్టు సినీ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఐశ్వర్య ఓ స్టార్ హీరో సినిమాలో కథను మలుపుతిప్పే నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో నటించనున్నారనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. సాధారణంగా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుంటుంది. అయితే ఇటీవలి కాలంలో చాలా మంది నటీమణులు స్క్రీన్ టైమ్ కంటే పాత్రకు ఉన్న బలం, కథపై దాని ప్రభావాన్ని ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఐశ్వర్య రాజేశ్ కూడా అదే దారిని ఎంచుకుంటున్నారని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. హీరోతో జోడీగా కనిపించడం కంటే, కథను ముందుకు నడిపించే కీలక పాత్రలో కనిపించడం ద్వారా నటిగా మరో మెట్టు ఎక్కాలనే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి ఐశ్వర్య రాజేష్ గ్లామర్ కంటే యాక్టింగ్ కు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలనే ఎక్కువగా ఎంపిక చేసుకున్నారు. విభిన్న ఎమోషన్స్ కలిగిన పాత్రలు, సామాజిక అంశాలతో కూడిన కథలతో ఆమె ఇప్పటికే తనదైన ముద్ర వేశారు. ఇప్పుడదే ప్రయాణాన్ని మరో కోణంలో విస్తరిస్తూ, పూర్తిగా నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లను స్వీకరిస్తే అది ఆమె ఫిల్మోగ్రఫీలో స్పెషల్ చాప్టర్ గా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆడియన్స్ కూడా సంప్రదాయ విలన్ పాత్రల కంటే, పరిస్థితుల ప్రభావంతో రూపుదిద్దుకునే పాత్రలను ఎక్కువగా ఆదరిస్తున్నారు. అలాంటి పాత్రల్లో నటికి ఎమోషన్స్ తో పాటూ మానసిక సంఘర్షణను కూడా సమతూకంగా ఆవిష్కరించే అవకాశముంటుంది. అలాంటి పాత్రలను సమర్థంగా పోషిస్తే నటిగా ఆమె సామర్థ్యానికి మరో కొత్త కోణం జోడించబడుతుంది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో ఇలాంటి పాత్రలు కేవలం అలంకారంగా ఉండకుండా కథలో కీలక మలుపులకు కారణమయ్యేలా రూపుదిద్దుకుంటున్నాయి. అందువల్ల ఐశ్వర్య రాజేశ్ పోషించనున్న పాత్ర కూడా కథ దిశను మార్చే స్థాయిలో ఉండే అవకాశాలపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కమర్షియల్ సినిమా అయినా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా అయినా పాత్రలో వైవిధ్యమే తనకు ముఖ్యమనే సంకేతాన్ని ఐశ్వర్యా మరోసారి ఇవ్వబోతున్నారని ఇండస్ట్రీలో డిస్కషన్ సాగుతోంది.

# బిగ్‌బాస్ అభిమానులకు శుభవార్త.. సెప్టెంబరులో కొత్త సీజన్

బిగ్‌బాస్ అభిమానులకు జియోస్టార్ శుభవార్త చెప్పింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో బిగ్‌బాస్ కొత్త సీజన్లు సెప్టెంబరులో ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని జియోస్టార్ అధికారికంగా ప్రకటించింది.హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, తెలుగులో నాగార్జున, తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్, బెంగాలీకి సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా బిగ్‌బాస్ ప్రయాణం, ప్రేక్షకాదరణ, సాంస్కృతిక ప్రభావం, బ్రాండ్‌లకు ఈ షో అందించిన అవకాశాలపై 'ఇండియాస్ బిగ్ రియాలిటీ' పేరుతో జియోస్టార్ ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేసింది.గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో మరింత ప్రజాదరణ పొందుతోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు. ఈసారి ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు ప్రారంభం కావడం షో చరిత్రలోనే అతిపెద్ద వేడుకగా నిలవనుందని పేర్కొన్నారు.




# గాడ్ ఆఫ్ వార్ లో క్రేజీ బ్యూటీ కియారా ?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న తొలి పాన్ ఇండియా సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో? చెప్పాల్సిన పనిలేదు. -డ్రాగన్- విజయం సాధిస్తే తారక్ పాన్ ఇండియా ఇమేజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని గురూజీ గాడ్ ఆఫ్ వార్ చిత్రాన్ని తెరకెక్కించాల్సి ఉంటుంది. అందుకు అన్ని రకాలుగా గురూజీ సిద్దంగానే ఉంటారు. ఇప్పటికే సినిమా కాన్సెప్ట్ లీక్ అయింది. కార్తికేయ స్వామి నేపథ్యంలో సాగే చిత్రమిది. ఆ పాత్రకు సంబంధించి తారక్ ప్రిపరేషన్స కూడా మొదలు పెట్టేసాడు. ఞాశ్రీంశీ =ముు - చందమామ సెకెండ్ ఇన్సింగ్స్ ఊపెక్కడ? అయితే ఈ సినిమాలో హీరోయిన్ ? ఎవరు అన్నది ఇంతవరకూ ఎక్కడా చర్చకు రాలేదు. తారక్ ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉండటం..త్రివిక్రమ్ ఆదర్శ కుటుంబం సినిమాతో తల మునకలై ఉండటంతో? గాడ్ ఆఫ్ వార్ కు సంబంధించిన విషయాలు పెద్దగా చర్చకు రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ పేరు బలంగా వినిపిస్తోంది. ఇంత వరకూ కియారా- తారక్ కాంబినేషన్ ఏ సినిమా కోసం చేతులు కలిపింది లేదు. ఇదే తొలిసారి కావడంతో? ఆసక్తికరంగా మారింది. కియారాకు పాన్ ఇండియా ఇమేజ్ ఉంది. అమ్మడు హీరోయిన్ గా నటిస్తోన్న -టాక్సిక్- విజయం సాధిస్తే ఆ ఇమేజ్ రెట్టింపు అవుతుంది. ఇవన్నీ దృష్టి లో పెట్టుకునే గురూజీ కియారాకి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు ప్రత్యేకత ఉంటుంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను అద్భుతంగా తీర్చిదిద్దుతారు. కియారా అద్వాణీకి ఉన్న స్టార్ ఇమేజ్, ఎన్టీఆర్ స్థాయికి సరిగ్గా సరిపోతుందని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తారక్ ఈ సినిమా కోసం లుక్ .. మేనరిజమ్స్‌లో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది.! -గాడ్ ఆఫ్ వార్- అనేది పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ అవ్వడంతో? ఇందులో ఎన్టీఆర్ పాత్ర సీరియస్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఇలాంటి పాత్రకు కియారా వంటి నటి తోడైతే ఆ సినిమా స్థాయి మరో రేంజ్‌కు వెళ్తుంది. ప్రస్తుతం కియారా అద్వాణీ కూడా సౌత్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన కియారా ఎన్టీఆర్‌తో పనిచేయడం కెరీర్‌కు ఎంతో ప్లస్ అవుతుందని భావిస్తోంది. కియారా ఈ ప్రాజెక్టుకు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇస్తే? అది టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ కావడం ఖాయం.

# కొరియన్ కనకరాజులో రాసా గుమ్మడి పాట విడుదల

'మాస్ మెచ్చే అన్ని అంశాలు ఉన్న సినిమా 'కొరియన్ కనకరాజు అన్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ. ఆయన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రితికా నాయక్ కథానాయిక. సత్య కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. 'రాసా గుమ్మడి' అంటూ రాయలసీమ జాతర నేపథ్యంలో సాగే ఈ మాస్ పాటకు తమన్ స్వరాలు సమకూర్చారు. కాసర్ల శ్యామ్ సాహిత్యమందించారు. నల్గొండ గద్దర్ ఆలపించారు. ఈ పాటలో వరుణ్ - దక్ష నగార్కర్ వేసిన మాస్ స్టెప్పులు.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచాయి. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. 'ఈ పాట అందరికీ నచ్చిందనుకుంటున్నా. మా పెద్దనాన్న చిరంజీవిని దృష్టిలో పెట్టుకుని ఈ పాటకి డ్యాన్స్ చేశా' అన్నారు. 'ఇందులో వరుణ్ యాక్షన్.. సత్యతో కలిసి చేసిన కామెడీ.. అన్నీ అలరిస్తాయని అన్నారు మేర్లపాక గాంధీ.

